రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# పొన్నాల్‌లో ఘనంగా గండి శ్రీచిత్తారమ్మ, శ్రీపెద్దమ్మల జాతర

-భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తజనం

-పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు



.పొన్నాల్‌లో గండి చిత్తారమ్మ,పెద్దమ్మ జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న పలువురు నాయకులు,భక్తులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పొన్నాల్ గండి శ్రీచిత్తారమ్మ,శ్రీపెద్దమ్మల జాతర ఆదివారం ఘనంగ జరిగింది. శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న గండి శ్రీచిత్తారమ్మ,శ్రీపెద్దమ్మ అమ్మవార్ల జాతర ఘనంగ జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు ఆ ఆలయాన్ని సందర్శించి జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. గండి చిత్తారమ్మ,పెద్దమ్మ అమ్మవార్ల జాతరను పురస్కరించుకుని ఆలయం ప్రాంగణంలో పటం వేసే కార్యక్రమం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆ తరువాత ఆలయం వద్ద అగ్నిగుండాలు త్రొక్కె కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం బండ్లు, బోనాల ఊరేగింపు కార్యక్రమం జరిగింది. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవార్లకు బోనాలు చేసి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ వ్యవస్థాపకులు పటకర్ గడ్డి రాజు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచు బి.సుకన్యసత్యనారాయణగౌడ్, ఉపసర్పంచు గడ్డం రమేశ్, ఎంపిటిసి మౌనికప్రసాద్, మాజీ సర్పంచు కె.శంకర్, గ్రామవార్డుసభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని జాతరను ఘనంగ నిర్వహించారు. పొన్నాల్ గ్రామంతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. చిత్తారమ్మ,పెద్దమ్మల జాతర సందర్భంగ ఆదివారం టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆ తరువాత ఆలయం నిర్వాహకులు,గ్రామ పెద్దలు ఆయన సన్మానించారు. దీనిలో ఆయనతో పాటు గ్రామ సర్పంచు బి.సుకన్యసత్యనారాయణగౌడ్, ఉపసర్పంచు గడ్డం ప్రసాద్, ఎంపిటిసి మౌనికప్రసాద్, మాజీ సర్పంచు కె.శంకర్, జిల్లా నాయకులు వై.నాగేశ్వర్‌గౌడ్, డి.వెంకటేశ, తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల నాయకులు యు.వెంకటేశ, జి.రాజయ్య, ఎస్.ఆనంద్, రమేశ్, ప్రభాకర్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కూడ పాల్గొన్నారు. జాతర సందర్భంగ పొన్నాల్ గ్రామ ఉపసర్పంచు గడ్డం రమేశ్ ఉచితంగ నీటిని సరఫరా చేశారు. జాతర సందర్భంగ అన్నదాన కార్యక్రమాన్ని దాతలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతకూడ భక్తులతో కిటకిటలాడింది.

## వేరు వేరు చెరువులో పడి ఇద్దరు మృతి ...

**మేడ్చల్ ఫిబ్రవరి 5. ప్రభాతవార్త ః**

వేరు చెరువులో పడి ఇద్దరు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ కింది బస్తికి చెందిన దాసరి బాల్‌రాజ్ (40) ప్రైవేట్ కంపనీలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతను శనివారం నుండి కలిపించకుండ పోయాడు. ఆదివారం ఉదయం మేడ్చల్ పెద్ద చెరువులో శవమై కనిపించాడు. అదే విదంగా మేడ్చల్ పట్టణంలోని పోచమ్మ దేవాలయం ప్రాంతంలో నివాసముండే సాబెర్ (40) పేయింటర్‌గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతను రెండు రోజులుగా కనిపించుకుండా పోయి ఆదివారం ఉదయం మేడ్చల్ ఎర్రచెరువులో శవమై తేలాడు. ఒకే రోజు మేడ్చల్‌లోని రెండు చెరువుల్లో ఇద్దరు చనిపోయి ఉండటంతో స్థానికంగా వారి మృతికి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు చెరువులో నుంచి స్థానికుల సహాయంతో శవాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. ఈ మేరకు ఇరువురి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

# ఆగని అక్రమ నిర్మాణాలు



- పట్టించుకునే నాదుడు లేక, కనుమరుగౌతున్న పల్లెలు, పంట పొలాలు
- పంచాయతీ అండతోనే అక్రమ నిర్మాణాలా!
- పంట పొలాలకు, పెను ముప్పుగా మారుతున్న ఫామ్‌హౌస్‌లు
- పర్యావరణం అంటే లెక్కేలేదు

**మొయినాబాద్, ఫిబ్రవరి05, ప్రభాతవార్త :**

అడ్డుఅదుపు లేకుండా, పర్యావరణాన్ని, పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి, మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామ రెవెన్యూలో గల సర్వేనెం 204 మరియు 205లో అక్రమంగా ఆకాశాన్ని తలదన్నేవిధంగా చుట్టు చీమ కూడ రాకుండా ప్రహరిని నిర్మించి అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా చేపడుతున్నారు, గ్రామాల్లో నిత్యం అక్రమ నిర్మాణాలకు నగరం నుండి, పెద్ద పెద్ద టిప్పర్‌లారీలతో రాత్రంతా నిర్మాణానికి కావాల్సిన పరికరాలు రవాణ చేపడుతున్నారు, పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే గ్రామాల్లో ఉండే పంచాయితీ అధికారులు చేస్తున్నదేంటి, పంచాయితీల అండతోనే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారా..! అవునంటున్న స్థానికులు, గ్రామానికి అనుకోని ఇంత పెద్ద ఎత్తున్న ఆకాశాన్ని తాకేట్టు అక్రమనిర్మాణాలు చేపడుతుంటే పంచాయితీ అధికారులు మాత్రం మోద్దునిద్రలో ఉంటు మౌనం వహించడం ఏంటని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. స్థానిక అధికారుల అండ ఉంటేనే ఈ నిర్మాణాలు చేపడుతారని, అందినకాడికి దండుకోని త్వరత్వరగా బిల్డింగ్‌లకు రంగులద్దిస్తున్నారు.ఏవరైనా పంచాయితీ అధికారుల దృష్టికి తీసుకేళ్తే మాత్రం రంగులద్దిన అక్రమ నిర్మాణాన్ని మేము ఏమిచేయలేమంటున్నటుగా వ్యవహరిస్తున్నారు. నిర్మాణాం పూర్తి అయిన తరువాత మాకు సంబందం లేదంటు చేతులేత్తుతున్నారు. అక్రమంగా ఇలా పెద్ద పెద్ద ఫామ్‌హౌస్‌లు కడుతుంటే పల్లేలు కనుమరుగై, ప్రజలకు ప్రశాంతత కోల్పోతున్నారు. మొయినాబాద్ మండలంలో ఎక్కడా పంటపోలాల్లో నిర్మాణాలు చేపట్టకూడదని నియమ నిబంధనలు ఉన్నప్పటికి అధికారులు, పంచాయితీ సభ్యులు మరియు అక్రమ నిర్మాణదారులు వాటిని తుంగలో తోక్కి, పచ్చని పంట పోలాలను నాశనం చేస్తు, ఇష్టానుసారంగా నీటి కోసం బోరు బావిలు త్రోవుతున్నారు. ఎంతలోతైనా పర్వాలేదు, నీరుపడేదాక బోరు బావులు తోవుతునే ఉంటారు, ఇష్టానుసారంగా బోర్లువేస్తుంటే పక్కన ఉన్న రైతుల బోర్లు ఎండిపోయి రైతుల మోడకు, పంట పోలాలకు ఉచ్చుల మారుతున్న ఫామ్‌హౌస్‌లు, రాత్రులు పగలు తేడా లేకుండా బోరుబావులు త్రోవుతుంటే గ్రామాల్లో ప్రజలకు కంటిమీద కునుకులేకుండా పోతుంది. అయినా పేరుకుమాత్రమే పంచాయితీలు, అధికారులు, అక్రమనిర్మాణాలను పట్టించుకునే నాదుడులేక అల్లాడుతున్న గ్రామస్థులు, నిర్మాణాల చుట్టుపక్కల ఉన్న స్థానికులు, గ్రామస్థులు మాత్రం ఈలాంటి అక్రమ నిర్మాణాల వల్ల మా గ్రామ రోడ్డులో పెద్ద పెద్ద లారీలతో వేగంగా వస్తున్నాయంటు, అర్ధ రాత్రులు సమయపాలన లేకుండా వస్తున్నాయి, గ్రామస్దులు ప్రయాణించాలంటేనే భయాందోలకు గురౌతున్నారని అంటున్నారు, ఎన్కేపల్లి గ్రామంలో వందల, సంఖ్యల్లో అక్రమనిర్మాణాలు, గతంలో నుండి ఇప్పటి వరకు రోజు, రోజుకు కోత్తకోత్తగా వెలుస్తున్నాయి, ఇన్ని నిర్మాణాలు అక్రమంగా జరుగుతంటే పంచాయితీ అధికారులు మౌనం వహించడం పట్ల అర్థమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు, ఏ లావాదేవిలు లేకుండానే ఇన్ని నిర్మాణాలు పంచాయితీలకు తెలువకుండానే ఏర్పడుతున్నాయ ! పంచాయితీ అధికారులకు, కనిపించడంలేదా. అధికారులు అక్రమ నిర్మాణదారులతో కుమ్మకైతేనే ఇంత పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని లేందటే పల్లేలు కనుమరగై గ్రామాల్లో రద్దిపెరిగి, నిత్యం ఫామ్‌హౌస్‌లలో డీజెల సౌండ్‌లతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని, పర్యావరణం కలుషితమౌతుందని ఇప్పటికైనా గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకోని అధికారులు వెంటనే అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని లేదంటే గ్రామాలు కనుమరగయే ప్రమాదం ఉందని అంటున్నారు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# గ్రామాల్లో పార్టీని మరింతగా పటిష్టం చేయాలి

-చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపు

**చేవెళ్ల ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :**

భారతీయ జనతాపార్టీ బలోపేతనంకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆదివారం చేవెళ్ల మండలం ఆలూరు,తలాకం గ్రామాలల్లో పార్టీ జెండాలను అవిష్కరించారు. వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్బంగా చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింతగా పటిష్టం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.నీళ్ళు, నిధులు నియమకాలు తెలంగాణ ప్రాంత ప్రజలకు దక్కుతాయన్న సంకల్పంతో తెలంగాణను సాధించున్నామని, ప్రజలంతా ఎకమై పోరాటం చేయడం మూలంగానే తెలంగాణ రాష్ట్రంను సాధించుకున్నామని, తెలంగాణ రాష్ట్రంతో కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే మెలు జరుగుతుందన్నారు. సోంత ప్రయోజనాల కోసం రాష్ట్రంను తాకట్టు పెడుతున్నారన్నారు. ప్రాజెక్టుల పెరుతో వేయిల కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్నారు. ప్రజల సంక్షేమంను విస్మరిస్తున్న కెసిఆర్‌కు తగిన గుణ పాఠం చేప్పాలన్నారు. తమ అక్రమఅస్తులను కాపాడుకునేందుకు మూత్రమే బిఆర్‌ఎస్‌గా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో



అలూరులో నిర్వహించిన జెండాఅవిష్కరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పార్టీ అద్యక్షుడు బోక్క నర్సింహరెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

జిల్లా పార్టీ అద్యక్షుడు బోక్క నర్సింహరెడ్డి,సీనియర్ నాయకులు కంజెర్ల ప్రకాష్, ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల అసేంబ్లీ కన్వినర్ ప్రభాకర్‌రెడ్డి,బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రామిరెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, మల్లారెడ్డి,ఉపాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి,చేవెళ్ల బిజెవైఎం అసేంబ్లీ అద్యక్షుడు



పాల్గోన్న కార్యకర్తలు నాయకులు

అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి,బిజెవైఎం మండల అద్యక్షుడు పత్తి సత్యనారాయణ, దళిత మోర్చా అద్యక్షుడు అశోక్, ఓబిసిమండల శాఖ అద్యక్షుడు శ్రీకాంత్, టౌన్ బిజెవైఎం అద్యక్షుడు బండారి శేఖర్‌రెడ్డి, బిజెపి టౌన్ అద్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,తలారం, అలూరు గ్రామ బూత్ అద్యక్షుడు కుమార్‌గౌడ్, క్రిష్టా తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

-ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



ఈద్గా ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**

అన్ని రంగాల్లో వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తు,సంక్షేమ ఫలాలు అందిరికి అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని బురాన్‌పూర్,దుద్యాల మండల పరిధిలోని పోలేపల్లి తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను భూమిపూజ చేసి పనులను ప్రారంబించారు.ముందుగా బొంరాస్‌పేట్ మండలంలోని బురాన్‌పూర్‌లో వీరభద్ర దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన,ధ్వజస్దంభం ప్రతిష్టాపన,పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం ఈద్గా ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలలు మంజూరీ కావడంతో సంభందిత ముస్లీం మత పెద్దలు,అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రహరి నిర్మాణానికి శంకుస్దాపన చేశారు.అలాగే రూ.17లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంబించారు.అనంతరం దుద్యాల మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయ సమీపంలో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి ముమ్మరంగా చేపడుతు ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమన్నారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎంపీపీ హేమీభాయి,వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి,మండల పార్టీ అద్యక్షులు కోట్ల యాదగిరి,సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు చాంద్‌పాష,ఎంపీటీసీ శ్రవణ్‌గౌడ్,నాయకులు మహేందర్‌రెడ్డి, దేశ్యానాయక్,నెహ్రునాయక్,ఎఫ్,ఎస్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపోచంపల్లిలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వేయాలి

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు బిజెపి నేతల వినతి



కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 5. ప్రభాతవార్త ః**

మేడ్చల్ మండల పరిధిలోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్డి వేయాలని కోరుతూ ఆ గ్రామానిక చెందిన బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డిలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గుండ్లపోచంపల్లిలో గల రైల్వే స్టేషన్‌కు అవతిలి వైపు ఉన్న కేవీ రెడ్డి నగర్, ఆంథం విల్లాస్, విల్లో స్ప్రింగ్ విల్లాల్లో నివాసముంటున్న దాదాపు 8 వేల మంది జనాభ ఏ పని అవసరమున్న స్టేషన్‌కు ఇటు పక్క రావాల్సిందేని వారు వినతిలో పేర్కొన్నారు. కానీ వారు రావడానికి సుమారు 8 నుంచి 10 కిలో మీటర్ల మేర కండ్లకోయ నుండి గాని, కొంపల్లి మీదుగా కాని ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని వేసే విదంగా అనుమతి ఇవ్వాలని వారు ఈ సందర్బంగా మంత్రిని కోరారు.

## గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

గుర్తుతెలియని వ్యక్తి శవం స్వాధీనం చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎస్ఐ రామునాయక్ తెలిపిన వివరాల ప్రకారం..అన్నోజీగూడ బస్టాప్‌లో వ్యక్తి కింద పడి ఉన్నాడని 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం వచ్చిందని తెలిపారు. పోలీస్ పట్రల్-2 కారు సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండటంతో 108కు సమాచారం ఇవ్వగా వైద్యసిబ్బంది చేరుకొని పరీక్షించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. స్థానికులను విచారించగా అన్నోజీగూడ రాజీవ్‌గృహకల్పకాలనీ పరిసరాల్లో గత రెండు సంవత్సరాలుగా యాచకునిగా తిరుగుతున్నాడని తెలిపారు. మృతుడు నలుపు, పుసుపచ్చ గీతలు కల్గిన తెలుపురంగు టి-షర్ట్, నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. కుడి చేతిపై సూర్యుని ఆకారంలో టట్టూ చిత్ర కరించి ఉందని ఈమేరకు శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ముగిసిన బండెల ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

-భక్తుల కొలహలం మధ్య అమ్మవారి పల్లకి సేవా -ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



అమ్మవారి పల్లకి సేవా ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త**

ప్రజల ఆరాధ్య దైవంగా కొలిచే బండెల ఎల్లమ్మ జాతర ఉత్సవాలు భక్తుల కొలహలం మద్య అమ్మవారి పల్లకిసేవా,పెరుగు బసంతం కార్యక్రమంతో ముగిశాయి.ఈనెల 3నుంచి ప్రారంభమైన జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మొదటి రోజు అమ్మవారి రథోత్సవం,రెండవ రోజు శనివారం కాడెద్దుల బండ్ల ఊరేగింపుతో పాటు చివరి రోజు ఆదివారం అమ్మవారం పల్లకి సేవా,పెరుగు బసంతం కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి.ఈ సందర్బంగా ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేక అలంకరణలతో అమ్మవారిని పల్లకిలో ఆలయం చుట్టు ఊరేగిస్తు పెరుగుబసంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు మహిళలు అమ్మవారి పల్లకి సేవ ముందు పూనకంతో ఊగిపోయారు. పెరుగు బసంతం కార్యక్రమంలో భాగంగా ఉట్టికొట్టడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు.కాగా బండల ఎల్లమ్మ తల్లీ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు,నరేష్‌గౌడ్ తదితరులు ఆదివారం ఉదయం వేళల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూడు రోజుల పాటు కొనసాగిన బండెల ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్బంగా జాతర ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాతర ఉత్సవాల కమిటీ నిర్వహకులు తగు ఏర్పాట్లు చేశారు.అలాగే పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

**ఖాజాఅహ్మద్‌పల్లిలో ద్వజస్తంభ ప్రతిస్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యేః**

మండల పరిధిలోని ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామంలోని ఆలయం ద్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామసర్పంచ్ కాశప్ప,గ్రామస్దుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో ద్వజస్దంభం ప్రతిష్టాపన కార్య క్రమాన్ని నిర్వహించారు.అలాగే మండల పరిధిలోని సంగాయపల్లి గ్రామంలో నిర్వహించిన జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గట్టుమైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో గట్టుమైసమ్మ మినీ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి గుట్టపైన అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవాలయంలో సంక్రాంతి అనంతరం వచ్చిన ఆదివారం జాతర నిర్వహించగా తర్వాత నాలుగు వారాలు కూడా మిని జాతర జరుగుతుంది. డప్పుశబ్దాలు, శివసత్తులతో ఊరేగింపుగా వచ్చి గట్టుమైసమ్మతల్లికి బోనాలు సమర్పించారు. దేవస్థానం ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేసి సిబ్బంది బోనాలు, అర్చన, కోళ్లు, మేకల బలికి టిక్కెట్ వసూలు చేశారు. మైసమ్మ, మహంకాళీ, కరకాలమ్మ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొండ ముందు పెద్ద సంఖ్యలో మేకలు, కోళ్లను అమ్మవారికి బలి ఇచ్చారు. భక్తులు టెంట్లు వేసుకొని బంధుమిత్రులను ఆహ్వానించుకొని పండగ జరుపుకున్నారు.



అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

## డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు పనుల పరిశీలన



కమ్యూనిటీ ఆసుపత్రిలో డయాలసిస్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కమ్యూనిటీ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పరిశీలించారు. ప్రభుత్వం సీహెచ్‌సీలో నూతనంగా డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన పనులు చేపట్టిందని ఆమె తెలిపారు. ఈమేరకు ఆసుపత్రిపైన ఆర్ఓ ప్లాంట్‌కు షెడ్డు నిర్మించేందుకు మున్సిపల్ నుంచి రూ.3 లక్షలు కేటాయించి పనులు చేయిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో డయాలసిస్ యంత్రంకు కేటాయించిన గదిని ఆమె పరిశీలించి పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఘట్‌కేసర్ ప్రజలకు డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, వైద్యులు రాజేందర్, మున్సిపల్ వర్క్ఇన్‌స్పెక్టర్ రాకేశ్, నాయకులు కందకట్ల మాధవరెడ్డి, కాంట్రాక్టర్ సంజీవ తదితరులు ఉన్నారు.

## ఒయూలో ఘనంగా అవంతి కాలేజ్ స్నాతకోత్సవం



స్నాతకోత్సవంలో డిగ్రీ పట్టాలను తీసుకుంటున్న విద్యార్థులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: నగరంలోని అవంతి డిగ్రి, పీజీ కాలేజ్ స్నాతకోత్సవ వేడుకలు ఒ.యూలోని పీజీఆర్ఆర్‌సీడిఈ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురి విధ్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న ప్రసిడెంట్ ప్రొ. కరుణాసాగర్ మాట్లాడుతూ విధ్యార్థులు ప్రాక్టికల్స్ స్కిల్స్‌ను నేర్చుకోవాలని సూచించారు. విధ్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి కుటుంబానికి, కళాశాలకు, దేశానికి పేరుతీసుకురావాలని పేర్కోన్నారు. పరిపూర్ణమైన శిక్షణ ఉంటే ప్యాకేజ్ మిమ్మల్ని వెత్తుకుంటు వస్తుందన్నారు. ముఖ్య అతిథులగా పాల్గొన్న సీఎంఆర్ గ్రూప్ సీఈవో కౌరబ్‌కుమార్ మాట్లాడుతూ మార్కెట్‌కు అనుగుణంగా నాల్డెను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ఎం. రవికుమార్ కోసూరి మాట్లాడుతూ టెక్నికల్‌స్కిల్‌తో కూడిని విధ్యను అభ్యసిస్తే భవిష్యత్ ఎంతో బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మినిస్టర్ ఫార్మర్ చైర్మన్, అవంతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ ఎం. శ్రీనివాస రావు, అవంతి ప్రూప్స్ జనరల్ సెక్రటరీ డా. ప్రియాంకా, హెచ్ఆర్ డైరెక్టర్ డా. వై. జయప్రద, అవంతి పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఎస్. అప్పారావు, ఎంబీఏ హెచ్ఓడి డా. రేణుక, ఎంసీఏ హెచ్ఓడి నవీన్ చంద్ర, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శివ పడిపూజా మహోత్సవం


శివపూజా మహోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: దైవ చింతనతోనే మానసకి ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని నల్లగుట్ట శ్రీభ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 22వ శివ పడిపూజ మహోత్సవంలో కెపి వివేకానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ దైవ చింతన, ఆధ్యాత్మిక చింతనలతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఈ శివపూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, శ్రీకాంత్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ యుగపురుషుడు : ప్రముఖ సినీ హీరో సుమన్


పురస్కారాలు తీసుకున్నవారితో సినీ నటులు సుమన్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: నందమూరి తారకరామారావు యుగపురుషుడని ప్రముఖ సినీహీరో సుమన్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకుని 'ఎన్‌టిఆర్ కళారత్న' పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత మురళీమోహన్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన హీరో సుమన్ పురస్కారాలను ప్రదానం చేసి ప్రసంగించారు. తెలుగు జాతి, తెలుగు ఖ్యాతి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఎన్‌టిఆర్ మానవతామూర్తి అని అన్నారు. కార్యక్రమానికి ముందు ఎన్‌టిఆర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఎన్‌టిఆర్ పురస్కారాలను డాక్టర్ జి.నాగయ్య, చుక్కా నారాయణరావు, అనీష, సంగెం వెంకటేశ్వర్లు, జె.సత్యనారాయణరావు, మార్గం రాజేష్, పి.పవన్‌రాజ్, అవధానం భారతి, ఎస్.బ్రహ్మానందాచారి, కుసుమ విజయ, ఓంకారం శ్రీనివాసరాజు, ఆకుల అభిలాష, కల్లగుంట శ్రీకాంత్‌కు అందించి గౌరవించారు. కార్యక్రమంలో అతిథులుగా సినీ దర్శకులు మహేష్‌చంద్, పేర్నపాటి శ్రీరామరాజు, వై.చంద్రశేఖర్‌రెడ్డి, దారం కుమారస్వామి, ఎస్.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాళ్లను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సాయన్న


4వ వార్డు గాంధీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: బస్తీ ప్రజల కోసం ప్రభుత్వ నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్లు పెళ్లిల్లు, శుభకార్యాలకు, సమావేశాలకు ఎంతగానో ఉపయోగపడుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. ఆదివారం 4వ వార్డు పికెట్ గాంధీ నగర్‌లో రూ.25 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు పనస సంతోష్, నివేదిత, పిట్ల నాగేశ్, సంతోష్ యాదవ్, సదానంద్ గౌడ్, ముప్పిడి మధుకర్, జోడి బ్రదర్స్, బస్తీ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు కుమార్, మల్లేశ్, సత్య నారాయణ, ఇస్మాయిల్, ప్రభాకర్, సాయికుమార్, విక్కీబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అదానీ గ్రూప్ కంపినీ మోసాలలో మోదీ పరోక్ష పాత్ర ఉంది

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహా ఆరోపణ**

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీ అనేక ఆర్థిక మోసాలకు పాల్పడి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని హిండెన్ బర్గ్ ఆర్థిక పరిశోధన సంస్థ ఒక పత్రాన్ని విడుదల చేసిందని, దీనిపైన ప్రధాని నరేంద్రమోదీ నోరుమెదకపోవడం పరోక్షంగా అదానీ మోసాలలో పాత్ర ఉందని భావించవచ్చునని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ ఆరోపించారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అత్యంత కారు చౌకగా భూములను, సంస్థలను అదానీకి కట్టబెట్టి ఆశ్రిత పెట్టుబడి విధానాన్ని వేగవంతం చేసిందని విమర్శించారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, బొగ్గు, విద్యుత్ ప్లాంట్లు, మైన్స్, రైల్వే వంటి తదితర జాతి సంపదను అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా అదానీ గ్రూపుకు వచ్చేలా సింగిల్ టెండర్ విధానాన్ని అమలు చేసిందని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. అతి తక్కువ కాలంలోనే లక్షల కోట్లు సంపాదించి ప్రపంచంలోనే అత్యధిక ధనికుల్లో రెండోస్థానంలో ఎదగడానికి మోదీ ఆర్థిక విధానాలే కారణమన్నారు. ఆధానీ గ్రూప్ మోసాలపైన ఇప్పటికే పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీలు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపి అదానీని అతనికి సహకరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అదానీ కుటుంబానికి సంబంధించిన ఆస్తులపైన దర్యాప్తు చేసేలా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం చర్యలు తీసుకునేలా కృషి చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కెసిఆర్‌ను కలిసిన ఆల్ ఇండియా పవర్‌ఇంజనీర్స్ ఫెడరేషన్



సిఎం కెసిఆర్‌కు వినతిపత్రం ఇస్తున్న రత్నాకర్‌రావు తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: బిఆర్ఎస్ అధినేత తెలంగాణ సిఎం కెసిఆర్‌ను ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ మర్యాదపూర్వకంగా కలిసింది. ఈమేరకు ఆదివారం నాందేడ్‌లో సిఎం కెసిఆర్‌ను మహారాష్ట్ర ఇంజనీర్ల బృందంతో కలిసి దేశంలో విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న మస్యలను వివరించి తమ పోరాటాలకు మద్దతివ్వాలని కోరింది. ఈసందర్భంగా జాతీయ జనరల్ సెక్రటరీ పి.రత్నాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో మొట్ట మొదటిసారిగా ఎలక్ట్రిసిటీ ప్రైవేటీకరణ బిల్లును వ్యతిరేకించిన సిఎం కెసిఆర్‌కు ఆల్ ఇండియా ఇంజనీర్ల సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న పోరాటాలకు బిఆర్ఎస్ పార్టీ తరపున మద్దతిచ్చి పోరాడాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో పాతపెన్షన్ విధానాన్నిఅమలు చేయాలని కోరినట్లు రత్నాకర్‌రావు పేర్కొన్నారు. సిఎంను కలిసిన వారిలో ఏఐపిఈఎఫ్ అడిషనల్ సెక్రటరీ శివశంకర్, టిఎస్‌పిఈఏ సెక్రటరీ జనరల్ పి.సదానందం, వెంకటనారాయణరెడ్డి, జనప్రియ, వి.వి రావు, గోపాల్‌రావు, గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం 2002-2003సంవత్సర 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆనందంగా జరుపుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు హాజరై వారి ఆనందంలో భాగంగా పంచుకునా న్నరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాఠశాల పూర్వ హెడ్‌మాష్టర్ లలిత కుమారి, స్కూల్ ఫౌండర్ అండ్ చైర్మన్ ముద్దాపురం మదన్‌గౌడ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతమహోత్సవాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతమహోత్సవాలను ఆదివారం నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దంపతులు ఈ వ్రత మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో పి.లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎఎస్‌వి. రమణమూర్తి, డాక్టర్ ఎన్.వెంకటరమణారావు, జి.హారిత, ఓ.మోహన్‌రావు, సి.వెంకటగోవిందరావు, సిహెచ్‌వి.రాజా శ్రీనివాస్, కె.రాజు, కె.సురేఖ, పి.అరుణశ్రీ, కె.స్వరూప, బి.శివకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పహాడి హన్‌మాన్ దేవాలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి : అడ్డగుట్ట బిజెపి


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తుకారాంగేట్‌లో ప్రసిద్ధిగాం చిన శ్రీ పహాడిహన్‌మాన్ దేవాలయం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డికి అడ్డగుట్ట బిజెపి నేతలు జి.హంసరాజ్, గెల్లు ఉదయ్ యాదవ్, అంబాల మహేశ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.

## ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : శ్రీగణేష్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటూ మోటార్ డ్రైవింగ్ ఫీల్డ్‌లో పనిచేస్తున్న డ్రైవర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ప్రజా నాయకుడు ఎన్.శ్రీగణేష్ హామీ ఇచ్చారు. ఆదివారం 3వ వార్డు అన్నా నగర్‌లోని ఆటో డ్రైవర్లతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో పార్కింగ్ స్థలాల వద్ద సీసీకెమరాలు ఏర్పాటు చేయుటకు 50 శాతం ఖర్చులు బరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్షుడు రాజయ్యగౌడ్, నాయకులు నర్సింహ్మా, వినేయ్, లింగం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మానసికంగా ఇబ్బంది పడుతూ.. విషం తాగి మృతి


ఆత్మహత్యకు పాల్పడిన సుహాస్ (ఫైల్)

తార్నాక, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మానసికంగా ఇబ్బందులు పడుతున్న ఓ వ్యక్తి విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ ఎల్.రమేష్ నాయక్ కథనం ప్రకారం.. తార్నాకకు చెందిన దయానంద్‌రావు కుమారుడు సుహాస్(28) ఇటీవల మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఆయనను ఇటీవల పేరెంట్స్ మానసిక వైద్యుడికి చూపిస్తున్నారు. ఆదివారం ఉదయం 8గంటల వరకు కూడా బెడ్‌రూంలో నుంచి సుహాన్ బయ టకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపు తట్టిలోనికి వెళ్లి చూశారు. అప్పటికే ఆయన నోటిలో నుంచి నురుగులు వస్తుండటంతో వెంటనే ఆసుపత్రికి తరలిలించారు. కాని ఆయన అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్థారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం 1వ వార్డు బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జరుగుతున్న 21వ బ్రహ్మోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి సతీమణి మమత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్, అరుణ్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు జగన్నాథం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఆలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో పి.లక్ష్మారెడ్డి వివరించారు. 18న ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఏకవార రుద్రాభిషేక మహోత్సవాలు, 6గంటల నుంచి మధ్యాహ్నా 12గంటల వరకు శనికి తైలాభిషేకాలు, 7 గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు స్వర్ణ పుష్పార్చనలు, సాయంత్రం 6 గంటలకు ఉమామహేశ్వరస్వామి కళ్యాణోత్సవం ఉంటుందని వివరించారు. రాత్రి 9 గంటల నుంచి మహాన్యాస రుద్రాభిషేకాలు, రాత్రి 12 గంటల నుంచి లింగోద్భవం ఉంటుందని, భక్తుల గోత్రనామాలతో అన్ని పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహిస్తారని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో వేంచేసి ఉన్న క్షీరలింగేశ్వరస్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు. కాగా శనివారం శని త్రయోదశి సందర్భంగా శనిభగవానునికి తిలతైలాభిషేకాలు జరుగుతాయని వివరించారు.

## చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి


గాయత్రినగర్‌లోని మెగా కిడ్స్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుప్‌గూడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : చిన్ననాటినుంచే విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. ఆదివారం గాయత్రినగర్‌లోని మెగాకిడ్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులు రూపొందించిన వివిధ రకాల నమూనాను చూప రులను ఆకట్టుకున్నాయని చిన్నారులు వారి వారి మేదా శక్తి తో పలు అంశాలను పొందపరిచారు. ఈకార్యక్రమంలో పాఠ శాల కరెస్పొండెంట్ మధుసుచిత్ర పటేల్, చైర్మన్ రఘువీ రనాథ్‌రావు, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు ఆయిలయ్య, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, పార్వతమ్మ, జ్ఞానేశ్వర్, యోగి రాజు స్వామి, మల్లిఖార్జున్, నజ్మా, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడితండలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: యువత మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా, జీవితలక్ష్య సాధన కోసం అంకితమవ్వాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఎస్ఐ నాగరాజు సూచించారు. ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి లంబాడితండలో కమ్యునిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా యువత మద్యానికి, ధూమపానానికి బానిసలవకుండా, జీవిత లక్ష్యానికి పాటుపడే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డెయిల్ 100 ప్రాముఖ్యత, సైబర్‌క్రైమ్‌పై అవగాహ, మాధకద్రవ్యాలపై అవగాహన, తండ కమిటీ ఏర్పాటు తదితర ప్రాముఖ్యత, సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాల్సిందిగా బస్తీ వాసులకు ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## అంబర్‌పేట నియోజకవర్గం బతుకమ్మకుంటలో సిపిఎం ఆందోళన



హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ అంబర్‌పేట నియోజకవర్గంలోని బతుకమ్మకుంటలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఆదివారం జరిగింది. పార్టీ అంబర్‌పేట జోన్ కన్వీనర్ ఎం.మహేందర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలను మోపుతోందని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరుస్తోందని అన్నారు. ప్రజలకు పనులు లేక ఉపాధి లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తానని వాగ్దానం చేసిన కెసిఆర్ ప్రభుత్వం నేటికి 9 సంవత్సరాలు అవుతున్నా ఒక్క పేదవాడికి కూడా ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. కేంద్రం ఆవాజ్‌యోజన పథకం కింద ప్రతిపేదవాడికి ఇళ్ల ఇస్తానని చెప్పిందని, నేటికి ఈ వాగ్దానం అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు తిరుగుబాటు చేయకముందే ప్రభుత్వం దిగివచ్చి పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు, పి.శేషయ్య, బస్తీ నాయకులు బాలనాగమ్మ, జరీనా, బాలమణి, స్వప్న, మీనా తదితరులు పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన వరంగల్ మేడారంలో ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సరలమ్మ మినీ జాతరకు వెళ్తున్న టీపిసిసి అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డికి ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నేతలు డి.బి.దేవేందర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవుడు, మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్ధన్ రెడ్డిలు రేవంత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

## కెసిఆర్ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లోకి చేరుతున్నారు: కాలేరు వెంకటేష్


బిఆర్ఎస్‌లో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర సిఎం కెసిఆర్ నేతృత్వంలో మంత్రి కెటిఆర్ పర్యవేక్షణలో అంబర్‌పేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం నాడిక్కడ బాగ్ అంబర్‌పేట డివిజన్ సాయిమధురానగర్‌కు చెందిన జమ్మిచెట్టు బాలరాజు బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి పదవి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌లో కాలేరు సమక్షంలో బాలరాజుతోపాటు మరో వంద మంది కార్యకర్తలు చేరారు. వీరందరికి కాలేరు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు సరైన గుర్తింపు లభించడం లేదని, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వారందరూ నిరాశతో పార్టీ నుంచి బయటకు వచ్చి తమ బస్తీలు, కాలనీల అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. గత 15 ఎళ్ళుగా ఎమ్మెల్యేగా మూడేళ్ళుగా కేంద్ర మంత్రిగా జి.కిషన్‌రెడ్డి తనకు మేజారిటి ఇచ్చిన అంబర్‌పేటను పూర్తిగా విస్మరించారని తన ఎంపి నిధులను ఖర్చు చేయకపోవడంతో అవి మురిగిపోతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం ఆయనకు చెందిన పది కోట్లు నిధులు మురిగిపోవడానికి వచ్చాయని తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని కాలేరు విమర్శించారు. సాయిమధురానగర్‌లో స్థానికుల కోరిక మేరకు ఒక కమ్యూనిటిషమాల్‌ను నిర్మిస్తామన్నారు. మహిళలు ఐక్యంగా ముందుకు వస్తే కుట్టు మిషన్ల వంటి వాటిలో శిక్షణ కల్పించి ఉపాధి కల్పిస్తామన్నారు. బిఆర్ఎస్‌లో చేరినవారిలో ఎ.రాములు, ఎం.రాజు, కె.రాజు, టివి శేఖర్ తదితరులతోపాటు టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, నాయకులు రవీంద్రరావు, కోట్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కోసం ఈ నెల 10న ఆటో డ్రైవర్లు 'చలో అసెంబ్లీ' ఆందోళన


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బి.వెంకటేశం

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన వేలాది మంది ఆటో డ్రైవర్లతో 'చలో అసెంబ్లీ' ఆందోళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపతామని రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జెఎసి ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం ఈ చలో అసెంబ్లీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జెఎసి నాయకులు బి.వెంకటేశం, మల్లేష్‌గౌడ్, ఎం.డి.అమానుల్లాఖాన్, వి.కిరణ్, ఆర్.మల్లేష్ తదితరులు ఆవిష్కరించి మాట్లాడారు. తాత్కాలికంగా అపివేసిన ఆటో స్క్రాప్ ప్రక్రియను వెంటనే పునరుద్ధరించాలని, ఎపిలో మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆటో డ్రైవర్‌కు 10 వేల రూపాయలను ప్రతి ఏడాది వాహన ఇన్సూరెన్స్ చార్జీలు తదితర ఖర్చుల కోసం ఇవ్వాలని, ఆటో బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఆటో డ్రైవర్లను ఆర్థికంగా అదుకోవాలని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా తక్షణమే ఆటో మీటర్ చార్జీలను పెంచాలని, ఓలా, ఓబర్ క్యాబ్‌లకు కొత్త పర్మిట్లు జారీ చేస్తున్న మాదిరిగానే ఆటోలకు కొత్త పర్మిట్లు జారీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలకు 50 సబ్సీడీలతో ప్రభుత్వం రుణాలు పంపిణి చేయాలని, ప్రైవేటు ఫైనాన్స్‌ర్ల దోపిడీని అరికట్టాలని అలాగే ఇతర డిమాండ్లను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5ప్రభాతవార్త: ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్(బిపిటిఎంఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యల సాధన కోసం 14న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా చేపట్టబోతున్నట్లు వివరించారు. ఆదివారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని బిఎంఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో మహాధర్నాకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు అయినా కూడా రాష్ట్రంలో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంలో చొరవచూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా కోవిడ్ సమయంలో డ్రైవర్లను ఆర్థికంగా సహకారం అందించలేదని, చనిపోయిన డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, సమస్యలు చెప్పుకుందామంటే రవాణా మంత్రి ఎవరో కూడా మనకు తెలియదని, తెలిసినా దగ్గరకు రానీయని పరిస్థితి ఉందని, ఇక సిఎం కెసిఆర్‌కు డ్రైవర్లఅంటేనే చులక అని, ఈ విషయం ఆర్టీసిలో చూస్తున్నామని, ఇక ప్రైవేట్ డ్రైవర్లను ఏ విధంగా చూస్తున్నారో మనకు తెలుస్తూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.మైసయ్య యాదవ్, బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మినారాయణ, బిపిటిఎంఎం దక్షిణక్షేత్ర ప్రభారి ఆర్.మహేష్, డీసీఎం, లారీ యూనియన్‌తెలంగాణ కన్వీనర్ సమ్మయ యాదవ్ పాల్గొన్నారు.

## ఆర్టీసి సిబ్బంది పొదుపు చేసుకున్న రూ.300కోట్లను వెంటనే చెల్లించాలి

### ఆర్టీసి జేఏసీ సమావేశం డిమాండ్


ఆర్టీసి జేఏసీ సమావేశం నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: సీసీఎస్, పీఎఫ్, ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి కింద ఆర్టీసి సిబ్బంది స్వయంగా పొదుపు చేసుకున్న రూ.300కోట్లను వెంటనే చెల్లించాలని ఆర్టీసి జేఏసీ సమావేశం డిమాండ్ చేసింది. ఆదివారం సాయంత్రం విద్యానగర్‌లోని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో టిజెఎంయు జాతీయ ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్‌డబ్ల్యుయు నుంచి సుద్దాల సురేశ్, ఐఎన్‌టియుసి అనుబంధ బిడబ్ల్యుయు నుంచి జి.అబ్రహం, టిఎన్‌టియుసి అనుబంధం కెపి యూనియన్ నుంచి బి.యాదగిరి, బిఎంఎస్ అనుబంధ కెవిస్ నుంచి శివకుమార్, స్వాములయ్య, పికె.మూర్తి, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసికి రూ.6వేలకోట్లు కేటాయించాలని, కొత్త బస్సులను ఖరీదు చేయాలని, వెంటనే నియామకాలు చేపట్టాలని, ఆర్టీసిని ప్రభుత్వం బలోపేతం చేయాలని సమావేశం కోరింది. 2013 తర్వాత ఆర్టీసిలో వేతనాలు పెంచలేదని, ఫలితంగా రెండు వేతన సవరణలు, రెండు డిఏలు ఇవ్వాల్సిన 2013కు సంబంధించిన 50శాతం బాండ్ డబ్బుల బకాయిలు వెంటనే చెల్లించాలని సమావేశం కోరింది. ఆర్టీసిలో పనిభారం పెంచి వివిధ రకాల వేధింపులతో ఆర్టీసి ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ విధుల నుంచి సస్పెండ్‌చేస్తున్నారని, అటువంటి పద్ధతిని వెంటనే మానుకోవాలని, ఉద్యోగభద్రత కల్పించాలని కోరింది. పూర్తిస్థాయి జేఏసీ వేయడానికి 9న సమావేశం కావాలని సమావేశం నిర్ణయించింది.

## జీఎస్టీపై సందేహాలపై అవగాహన సదస్సు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్(అవోపా) హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో బడ్జెట్-2023పై ఆదాయపు పన్ను, జీఎస్టీపై సందేహాలపై అవగాహన సదస్సు ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న ప్రముఖ చార్టర్డ్ ఎకౌంటెంట్ బిజినేపల్లి చక్రపాణి, సిఎంఏ మల్లికార్జున్‌గుప్త అవగామన కల్పించారు. అవోపా అధ్యక్ష, కార్యదర్శులు రేణికుంట్ల నమ:శి వాయ, ఎం.రవిగుప్త, కోశాధికారి మాకం బద్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ జి.కిషన్ హాజరై నగర శివారు ప్రాంతాలలో ఉన్న అనాధ శరణాయాలకు 'ఆనాధాశ్రమ సేవ' కార్యక్రమం కింద నిత్యావసర వస్తూవులు, పండ్లను పంపిణీ చేశారు.

## రేపు కంటి వెలుగు ప్రారంభం

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 05,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో పిబ్రవరి 7వ తేది మంగళవారం నుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఉమ్మడి కొందుర్గు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమృత జోసెఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవనంలో డాక్టర్‌లు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆమె పెర్కోన్నారు. ఈ నెల 7వ తేది నుంచి 21వ తేది వరకు కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, పిబ్రవరి 05,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపడుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివెంద్రంపల్లి రాజు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల వల్లన ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై పాద యాత్రకు తరలి వెల్తున్నట్లు ఆయన తెలిపారు.

## సమాజ సేవతోనే మానవ జన్మ సుకృతం

**-శివాలయ నిర్మాణ కోసం పూజలు చేసిన సరోత్తం రెడ్డి**



వెంకమ్మగూడ మల్లీఖార్జున దేవాలయంలో పూజ చేస్తున్న సరోత్తం రెడ్డి

**నందిగామ ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** ప్రతి వ్యకిన తన ప్రాంతం,తమ గ్రామం,తన సమాజం,తమ దేశం అన్న విధంగా ఆలోచిస్తే మానవాళికి ఉపకారం చేసిన వారమవుతామని ప్రముఖ సంఘం సేవకుడు చేరుకు సరోత్తం రెడ్డి అన్నారు. నందిగామ మండలం వెంకమ్మగూడ శివారులో ఉన్న పురాతన కాలం నాటి శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం పున:నిర్మాణం కోసం ఆలయ గోపుర గర్భగుడి వద్ద వెదే బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య పూజ చేశారు.కొరిన కొరికలు తీర్చే స్వామి ఆలయ రూపురేఖలు త్వరలో మారనుండడంతో వెంకమ్మగూడ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.సామాజిక సేవే ధ్యేయంగా చుట్టూర ఉన్న గ్రామాలలో దేవాలయాలు నిర్మించి అనతి కాలంలోనే వెంకమ్మగూడ,చెగూరు,బండోనిగూడ,బుగ్గోనిగూడ,చుట్టు పక్కల గ్రామాల ప్రజల మన్ననలు పొందారు.రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రాణించిన ఆయన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కణ్హా శాంతివనం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించారు.హైదరాబాద్ హైటెక్ సిటికి చెరువులో ఉన్న ధ్యాన మందిరం,హైటెక్ హంగులతో ఆధునాతన అంతర్జాతీయ ప్రమా ణాలతో నిర్మించిన కణ్హా శాంతి వనం ఏర్పాటుకు కర్త,కర్మ,క్రియా సరోత్తం రెడ్డి, ఆయన ఆలోచనలు అమోఘం జీవితంలో ఎలా ఎదగాలన్న యువతకు చెరుకు సరోత్తం రెడ్డి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తున్నా రనేది నగ్న సత్యం, తన జీవితం ప్రజాసేవకే అంకితమని సరోత్తం రెడ్డి తెలిపారు.

## అమ్మోరు తల్లీ అందరిని చల్లంగా చూడు

**-బంగారు మైసమ్మతల్లి పూజల్లో సర్పంచ్ వెంకట్ రెడ్డి**



బంగారు మైసమ్మ తల్లీ పూజల్లో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి తదితరులు

**నందిగామ ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** కొరిన భక్తుల కొరికలు నేరవేర్చే అమ్మోరు తల్లీ మైసమ్మకు ఆదివారం నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ,ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అప్పరెడ్డి గ్రామానికి చెందిన సబ్జా కుమార్ తన మొక్కుబడిని తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని పూజించి మొక్కు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....ప్రజలందరిని చల్లంగా చూడాలని, అందరికి ఆయూరారోగ్యాలు,ఐష్టఐశ్వరాలు,ప్రసాదించి సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమని అమ్మోరు తల్లిని వెడుకున్నారు.ఈ పూజల్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేరేళ్ల బాల్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ రాంబాబు,శివ్వగల్ల జంగయ్య,ప్రశాంత్‌రెడ్డి,చాకలి చందు,పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**తలకొండపల్లి ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడ్డ రాంపూర్ గ్రామానికి చెందిన బోధను అలివేలు కుమ్మరి శ్యామలమ్మను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంతుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వెంటనే ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పారు.ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన మద్దూరి నరసమ్మ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కుమ్మరి శంకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి నరసమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ దహన సంస్కారాల కోసం 3వేల రూపాయలను బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్ ఆర్థిక సహాయం చేశారు.కార్యక్రమంలో మద్దూరి సత్యం,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,వార్డు వెంకటేష్,జాల జంగయ్య, లింగయ్య,యాదయ్య,సత్తయ్య,యాదయ్య,నరసింహ,పాల్గొన్నారు.

**పడకల్ గ్రామంలో :** మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన నకినమోని జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో ఎంపిటిసి జోగు రమేష్ ,విజయ్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దహన సంస్కారాల నిమిత్తం 3వేల రూపాయలను ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లక్ష్మీదేవి,లక్ష్మీ నారాయణ,వార్డు మెంబర్ కనకమ్మ శ్రీరాములు,గణేష్,అంజయ్య, నరేష్,రాము,సాయిలు,యాదయ్య, గోపాల్,నరసింహ, సాయిలు,యాదయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్లలో బిజెపిలో చేరిన యువకులు



బీజేపీలో చేరుతున్న యువకులు

**కొత్తూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువకులు మండల పార్టీ అధ్యక్షుడు మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. సీనియర్ నేత బీమ్‌రెడ్డి, రాష్ట్ర యునాయకుడు ఏపీ మిథున్‌రెడ్డిల సహకారంతో స్థానిక నేతలు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి,కిసాన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పట్లోళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సింహ్మగౌడ్, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌గౌడ్‌ల సమక్షంలో కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తూర్ నుండి షాద్‌నగర్ వరకు యువత వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాద్‌నగర్ పట్టణ చౌరస్తాలో బాణాసంచా టపాసులు కాల్చారు. ఈసందర్భంగా పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గ ప్రాంతంలో భీజేపీ పార్టీ కాషాయ జెండాను ఎగరేస్తామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రతి ఇంటి నుండి దాదాపు రూ.50వేల పన్నుల రూపేణా నిరుపేద ప్రజల నుండి ఆర్థిక దోపిడి చేస్తుందని, చార్జీల మోతతో ప్రజానీకాన్ని విచ్చలవిడిగా దోచుకుంటున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... ఇతర పార్టీల నుండి బీజేపీలో చేరడం హర్శించదగ్గ పరిణామని, ఈ చేరికలు రాష్ట్రంలో రాజకీయాల పట్ల మారుతున్న ప్రజల దృక్పథాన్ని సూచిస్తుందని, బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, విధివిధానాల పునాధులపై నిర్మితమైందని, పార్టీలో చేరుతున్న వారు పార్టీ విధివిధానాలను తప్పకుండా పాటించాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనను చూసామని ఇకపై బీజేపీపాలన కూడా ప్రజలు చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో రాబోయే రోజులన్ని బీజేపీ పార్టీవేనని షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కథ ముగియబోతుందని రాష్ట్ర యువనాయకులు ఏపీ మిథున్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాయమాటలను నమ్మి అధికారం అప్పజెప్పారని వారి మోసాలు చూడలేక యువత బీజేపీలో పెద్ద ఎత్తున్న చేరుతున్నారన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాక కార్యకర్తలకు స్వేచ్ఛ స్వతంత్ర్యాలు కల్పించిన ఏకైక జాతీయ పార్టీ బీజేపీ పార్టీ అని ఆ పార్టీ సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు ప్రజలు విసుగెత్తారని ఇప్పుడు నవ శకానికి యువత నాంది పలుకుతున్నా రన్నారు. రాష్ట్రంలో యువతకు మార్గనిర్ధేశకమైన పార్టీ బీజేపీ అని బీజేపీలో యువత ఉంటే వారికి శ్రీరామరక్ష అని ఆ పార్టీ సీనియర్ నేత అందె బాబయ్య తెలిపారు. భారతీయ జనతా పార్టీలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని ఆ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి అమ్డాపురం నర్సింహ్మగౌడ్ తెలిపారు.

## శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి తనవంతు కృషి



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌ను సన్మానించిన చింపల్‌పేట్ గ్రామస్థులు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మెన్ మారెపల్లి పాపారావు తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కారించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని వారు ఆ కాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. రైతుల సమస్యలను తీర్చేందుకు ప్రాముఖ్యత ఇస్తానన్నారు. ఈకార్యక్రమంలో నవాబుపేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతరాములు, వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంత్‌రెడ్డి, జడ్పీహెచ్ఎస్ ఎస్ఎంసీ చైర్మెన్ బాలరాజ్, నాయకులు ఆశోక్, శ్రీనివాస్, వడ్ల శేఖర్, అనంతయ్య, సత్యనారాయణ, నర్సింలు, శేఖర్, రాజు, చంద్రశేఖర్ ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



మల్లన్న జాతరలో పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ తెలిపారు. మహాలింగాపురం గ్రామంలో ఆదివారం జరిగిన మల్లన్న స్వామి బోనాల జాతరలో పాల్గొన్నారు. స్వామికి మొక్కే తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామీణ సంస్కృతికి జాతరలు అద్దం పడతాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను మరువవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు దైవచింతనతో ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి కోమటిరెడ్డి లక్ష్మినర్సింహ్మరెడ్డి, ఎంపీటీసీ యాదగిరి, బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, రాములు , మల్లేశం, శ్రీధర్, రాంచెంద్రయ్య, శాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రజల క్షేమమే వైఎస్సార్‌టీపీ ధ్యేయం

**- వైఎస్సార్‌టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన వల్ల అన్ని రకాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు చూడలేకనే ప్రజల క్షేమం కోసమే వైఎస్సార్ టీపీ పార్టీ ఉద్భవించిందని వైఎస్సార్‌టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. ఈ మేరకు ఆదివారం వైఎస్సార్ టీపీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, రైతులకు సబ్సిడీ విత్తనాలు లేవు, నిరుపేదలకు డబుల్ బేడ్‌రూం ఇండ్లు లేవు అంటూ ఆయన అధికార బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. అన్ని వర్గాల ప్రజలను హామీలతోనే మభ్యపెట్టి మోసం చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ తనయ వైఎస్ శర్మిలమ్మ ఈ నియంత పాలన చూడలేకనే నేడు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్నారని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి వెళ్లిన అక్కడ అధిక పార్టీ అగడాలకు ఎందరో ప్రజలు ఆగమైపోతున్నారని ఆయన అన్నారు. ప్రతి నియోజకవర్గంలో పాదయాత్ర ద్వార వైఎస్ శర్మిలమ్మ పాదయాత్ర ద్వార వారి సమస్యలు తెలుసుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ టీపీ పార్టీ అధికారంలోకి రాబోతుందని ప్రజా సమస్య తీరబోతుందని అని ఆయన పేర్కొన్నారు. శర్మిలమ్మ చేపట్టిన పాదయాత్రకు రాష్ట్రంలో నలుమూలల నుంచి భారీ స్థాయిలో వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో సహితం రాబోయే రోజుల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అధికార పార్టీ హామీలతో ప్రజలను ఎలా మభ్యపెడుతుందో ప్రజలకు వివరిస్తామని ఆయన అన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్నశంకర్‌పల్లి వార్డులో గల శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా గుడిమల్కాపూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేరి అనంత్‌రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సోసైటి చైర్మెన్ బద్దం శశిదర్‌రెడ్డి, శివస్వాములు బుచ్చయ్యగౌడ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో కొలువుదీరిన స్వామి

## ప్లాట్ల కడీలు ధ్వంసం చేశారని పోలీసులకు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తమ ప్లాట్ల కడీలను ధ్వంసం చేసి ఆక్రమణకు యత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఓ ప్లాట్ యాజమాని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ సీఐ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పీర్జాదిగూడ శంకర్‌నగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రాచమల్ల బాల్‌రెడ్డి ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సమీపంలోని శ్రీనిధి వెంచర్‌లో 2018లో ప్లాట్లు కొనుగోలు చేశాడని తెలిపారు. సర్వేనంబర్లు 65, 66 లలోని శ్రీనిధి హోమ్స్ ప్రైవేటు లిమిటెడ్ వెంచర్‌లో ఘట్‌కేసర్‌కు చెందిన టి.రాకేశ్‌కుమార్ ద్వారా 200 గజాల స్థలం కొనుగోలు (దస్తావేజు: 10329/2018) చేసినట్లు తెలిపారు. గత నెల 29న గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో తమ ప్లాటు కడీలు ధ్వంసం చేసి హద్దులు చెరిపేసి చదును చేశారని పేర్కొన్నారు. దీనిపై విచారించగా కొండాపూర్‌కు దాసరి బాల్‌రెడ్డి అతని కుమారుడు దాసరి మల్లారెడ్డి, ఇతరులు ప్లాట్లు చెడగొట్టి చదును చేశారని బాధితుడు బాల్‌రెడ్డి ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## సుద్ద క్వారీ గుంతలో పడి వ్యక్తి మృతి

**పెద్దేముల్, పిబ్రవరి 5, ప్రభాతవార్త:** సుద్ద క్వారీ గుంతలో పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ మండలం మారెపల్లి గ్రామానికి చెందిన బోయిని వెంకటప్ప ( 36) అనే వ్యక్తి శనివారం నాడు తాగిన మైకంలో సుద్ద క్వారీ గుంతలో స్నానం చేయడానికి వెళ్ళి అక్కడి నుంచి తిరిగి రాలేదు. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో అతడి మృతదేహన్ని సుద్ద గుంతలో నుంచి పాతాళ గడియ సహయంతో బయటకు తీశారు. మృతుడు వెంకటప్ప భార్య పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

**కౌడిపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఆలయాన్ని సందర్శించడానికి ఉదయం నుండి భక్తుల తాకిడి పెరుగుతు వచ్చింది. ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివప్ప ఉద యం శ్రీనల్లపోచమ్మతల్లి పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేసిన పిదప భక్తులకు దర్శనం కల్పించినారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని ఒడి బియ్యాలు పోసి, కుంకుమార్చనలతో మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు శివసత్తుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లతో ఆలయంచుట్టూ తిరిగి అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కాగా భక్తులకు ఎలాంటి అసౌర్యాలు కలగకుండ ఈఓ సిబ్బందితో మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి సాయిలు, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఆలయ జూనియర్ ఆసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## పద్మశాలీయుల నూతన కార్యవర్గం

**సదాశివపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పట్టణంలోని లోపలికోట పద్మ శాలీయుల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించి బాడీని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా మునిపల్లి రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ లోపలికోట పద్మశాలి కులస్తులు ఎదగడానికి కృషిచేస్తానన్నారు. సమావేశంలో పద్మశాలి కులస్తుల గౌరవ అధ్యక్షులు గడీల గణేషమ్మ, కోశాధికారిగా నాగారపు గోపాల్, ప్రచార కార్యదర్శిగా పట్నం సురేష్, సలహాదారులు గున్నాల సత్యం, గోనె శంకర్, మద్దెల రమేష్, పూల మనోహర్, ఉపాధ్యాయులుగా గున్నాల సంజీవ్, పొల వెంకటేశం, జట్ల గంగారంలను ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, సిద్దిరాములు, గడీల రామేశ్వరం, వీరేశంలను ఎన్నుకున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో కొంతాన్‌పల్లి జట్టు విజయం

**మెదక్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని కొంతాన్ పల్లి మాజీ సర్పంచి స్వర్గీయ చింతల మహేందర్‌రెడ్డి స్మారకార్థం క్రికెట్ క్రీడోత్స వాలను నిర్వహించారు. కొంతాన్‌పల్లి సర్పంచి గైనిబైటి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చింతల కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సా హంతోపాటు బహుమతులను అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన క్రీడాకారులకు రూ. 15 వేల నగదు ప్రోత్సా హం, రెండవస్థానంలో నిలిచిన క్రీడాకారులకు రూ. 6 వేల నగదు ప్రోత్సా హం అందజేయడంతోపాటు బహుమతులను అందజేశారు. సర్పంచి గైని బైటి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ చింతల మహేందర్‌రెడ్డి శివ్వం పేట మండల ప్రజలకు కొంతాన్‌పల్లి, గుండ్లపల్లి, దంతాన్‌పల్లి గ్రామస్థులకు ఎనలేని సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి సంధ్య శివకుమార్, మాజీ సర్పంచి దేవలింగం పాల్గొన్నారు.

### హరిత సంరక్షణ చర్యలకు వేడుక చేయనుంది

**నాగారం ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** సిగ్నేచర్ గ్రీన్ వైట్స్,ఫెస్టివల్ విత్ నేచర్ హైదరాబాద్‌లో తొలిసారిగా జాతియ స్థాయిలో ప్రారంభించబడు తోంది.మల్టీ డెస్టినేషన్లల్లో ప్రకృతిని కనుగొని,వేడుకగా పండుగా జరుపు కునేందుకు మిమ్మల్ని ఆహ్వానిస్తుంది.ప్రముఖ బ్యాండ్‌లచే అద్భుతమైన సంగీత ప్రదర్శనలు,స్థానికుల స్ఫూర్తితో తయారు చేసిన ఆహారం తదితరాలను ఇక్కడ ఆస్వాదించవచ్చు.ఈ వేడుకలు ప్రశాంతమైన అలలు ఉండే ల్యాబ్రింత్ లేక్ ఫ్రంట్ వద్ద 11 ఫిబ్రవరి 2023న మరియు సందడి తో జరిగే ఒక రోజు కోలాహలంగా అలంకరిస్తారు.ఈ ప్రకృతికి తిరిగి ఇచ్చే చిన్న హరిత సంరక్షణ చర్యలను వేడుక చేసుకునే ప్రపంచం నుంచి అత్యంత ప్రామాణికమైన వ్యక్తీకరణలను ప్రోత్సహిస్తూ,ముందుకు తీసుకురానుంది.ఉత్సవాల ప్రమోటర్ మరియు ప్రొడ్యూసర్‌గా గ్రీన్ వైట్స్‌కు నాయకత్వం వహిస్తుంది.

## బంజారాహిల్స్ కాలనీకి భూమిపూజ

**అక్కన్నపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సహకారంతో నివాసం నిమ్మిత్తం కేటాయించిన బంజారాహిల్స్ కాలనీకి ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్,జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్ ఆదివారం మండలంలోని కుందన్‌వానిపల్లి గ్రామ శివారులో భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితుల త్యాగం మరువలేనిదని,వారికి ప్రభుత్వం ఎప్పటికి అండగా ఉంటుందన్నారు.ఈ పూజా కార్యక్రమంలో గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి,ఎంపిటిసి బద్దం రవిందర్,వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడి ఉపాధి కొరకు కిరాణ కొట్టు ఏర్పాటు



అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో జాన్ అనే వికలాంగుడికి శ్రీ రాజమాత పౌండేషన్ ఆధ్వర్యంలో కిరాణా కొట్టు ఏర్పాటు చేయించిన దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో ఆదివారం శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాన్ అనే వికలాంగుడికి 16 వేల ఆర్థిక సహాయం అందజేసి చిన్నపాటి కిరాణా షాపు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్టు తరపున వికలాంగులకు ఇతోధికంగా సహాయ సహకారాలు కొనసాగిస్తామని అన్నారు. గత కొంత కాలంగా ఇక్కడి వికలాంగులకు తమ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో శ్రీ రాజమాత పౌండేషన్ సభ్యులు మనోజ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రీతి, అంజలి,శృతి, పందు తదితరులు పాల్గొన్నారు.

## యువత అంబేద్కర్‌ను స్పూర్తిగా తీసుకోవాలి



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న బాలేశ్, అరుణ్‌కుమార్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** బహుజనుల జీవితాల్లో అంబేద్కర్ రాజ్యాంగం వెలుగులు నింపిందని పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల బాలేశ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధబారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 95వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలేశ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ అందించిన సేవలను ఆయన కొనియాడారు. సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 646వ జయంతి సందర్భ ంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. యువత చెడువ్యసనాలకు లోనుకాకుండా అంబేద్కర్ చూపిన బాటలో ముందుకువెళ్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అంజనేయులు, నర్సింహ్మ, రాజేశ్‌కుమార్, జంగయ్య, సంతోష్ కుమార్, మహిపాల్, రూపేశ్‌కుమార్, నవీన్‌కుమార్, చందు, గణేశ్, అఖిల్, అనుష్, విషువర్దన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో గుడి నిర్మాణానికి శ్రీకారం



ఆకుతోటపల్లిలో గుడి నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న గౌడ సామాజికవర్గం ప్రజలు,

**ఆమనగల్లు ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో గౌడ సామాజిక వర్గం నూతన గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గ్రామసర్పంచ్ శ్రీపాతి రజితశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి నిట్టమంగమ్మ నారాయణ, పంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి గ్రామ గౌడ సంఘం పెద్దలు ఆదివారం భూమిపూజ నిర్వహించారు. కుల దైవం శ్రీఎల్లమ్మ, శ్రీకంఠమేశ్వరస్వామి దేవాలయాలను గౌడ సామాజిక వర్గం నిర్ణయించారు. ఈమేరకు హిందూ సంప్రదాయల ప్రకారం అత్యంత భక్తి శ్రద్దల మధ్య పెద్దలు భక్తుల సమక్షంలో భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. కార్య క్రమంలో గౌడ సంఘం పెద్దలు బోందయ్యగౌడ్, బాలయ్యగౌడ్, ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, రామ్‌గౌడ్, నారాయణగౌడ్, పంచాయతీ వార్డు సభ్యులు మరుపాకుల నరసింహ్మగౌడ్, గోవిందు, కొండయ్య, వెంకటయ్యగౌడ్, బాలయ్యగౌడ్, అంజయ్యగౌడ్, జంగమయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, వీరేశ్‌గౌడ్, శ్రీను, కృష్ణ గౌడ్, వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, మహేశ్‌గౌడ్, నాగరాజుగౌడ్, కొండల్‌గౌడ్, కోటి గౌడ్, నరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివస్వాముల మహాపడి పూజ



పడిపూజ చేస్తున్న శివస్వాములు...

**కొందుర్గు, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :** శివస్వాముల మహాపడి పూజ మండల కేంద్రంలో శివ నామ:స్మరణలతో మారుమ్రోగింది. ఆదివారం స్థానిక ఉమామహేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో గురుస్వాములు కమ్మరి భూపాలచారి, ఇసారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మహాపడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాములు పాడిన పాటలతో మండల కేంద్రం శివ నామ:స్మరణతో మారుమ్రోగింది. ఉమ్మడి మండలాల శివ స్వాములతోపాటు నవాబుపేట, పూడూరు, చౌదపూర్, షాబాద్, ఫరూఖ్‌నగర్ మండలాల నుంచి స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారితో పాటు గ్రామస్తులు మహిళలు సుమారు 1000 మంది పాల్గొన్నారు. వీరందరికి కొందుర్గుకు చెందిన శేరిగూడెం యాదగిరి, ఇసారి శ్రీశైలంలు అన్నదానం ఏర్పాటు చేశారు. వారిద్దరిని శివస్మాఉలు ఆశీర్వదించగా, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త :** జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేద్దామని సంఘం తాలూకా అద్యక్షులు నర్సిములు ముదిరాజ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతు ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు.ప్రధానంగా ముదిరాజ్‌లను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని,ఇందుకుగాను విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో రాణించేందుకు సంఘం పరంగా చైతన్యం తీసుకురావాలన్నారు.అనంతరం తాలూకా అద్యక్షులు నర్సిములు ముదిరాజ్‌ను శాలువా,పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షులు బాబయ్యనాయుడు,మండల అద్యక్షులు జి.తిరుపతయ్య,ప్రధాన కార్యదర్శి కే.వెంకటయ్య, డి.అంజయ్య, టి,కృష్ణ, పి.నర్సిములు,ఏర్పుమల్ల ఫిషరీస్ అద్యక్షులు ఏ.రాములు,సర్పంచ్‌లు శ్రీశైలం,కే.హన్మంతు,చౌదర్‌పల్లి తిరుపతి,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆనందాల హరివిల్లు..

-పర్యాటకానికి పెరుగుతున్న ఆదరణ..
-వారాంతంలో పర్యాటకులతో కిటకిటలాడుతున్న అనంతగిరి..
-క్యాంపింగ్ లో హరివిల్లు రిసార్ట్ దే పై చేయి..

**వికారాబాద్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**
ప్రస్తుత యాంత్రిక జీవనంలో పిల్లలు మొదలు పెద్దల వరకు ఉరుకులు పరుగులు పెట్టడమే సరిపోతుంది. బడికి వెళ్ళే పిల్లాడి నుంచి ఉద్యోగం చేసే పెద్దవాళ్ళ వరకు వత్తిడికి గురవుతున్నారు. ఈ వత్తిడి నుంచి బయట పడాలంటే ప్రకృతి బాట పట్టాల్సిందే. అతి తక్కువ సమయంలో..అతి తక్కువ ఖర్చుతో ప్రకృతి అందాలను వీక్షించి సేద తీరాలంటే అనంతగిరి కి రావాల్సిందే. వికారాబాద్ ప్రాంత ప్రజలకు ప్రకృతి ప్రసాదించిన వరం అనంతగిరి కొండలు కావడంతో పర్యాటకుల అభిరుచికి తగ్గట్లుగా రిసార్టులు ఈ ప్రాంతంలో వెలిశాయి. పర్యాటకులను ఆకర్షించే విధంగా రిసార్ట్ లలో క్యాంపింగ్‌లు, అడ్వెంచర్ గేమ్స్ ను రిసార్ట్ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వారాంతం, ఇతర సెలవు దినాలు వస్తే చాలు అనంతగిరి పరిసర ప్రాంతాల్లోని రిసార్ట్‌లు పర్యాటకులతో కిటకిటలాడుతున్నాయి.ముఖ్యంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో వెలసిన హరివిల్లు రిసార్ట్ క్యాంపింగ్ లో మొదటి స్థానంలో నిలుస్తుంది. హైదరాబాద్ నగరానికి వికారాబాద్‌లోని అనంతగిరి చేరువలో ఉండటంతో..సెలవు దినాలు వస్తే చాలు అనంతగిరి అటవీ ప్రాంతం పర్యాటకులతో కిటకిటలాడుతుంది.

**-అటవీ అందాల నడుమ సేదతీరేందుకు విడిది శిబిరాలు..**
పచ్చని అడవి, చుట్టూ కొండలు, గుట్టలు, పంట పొలాల మధ్య గడిపేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. వారాంతంలో పర్యాటకులు క్యాంపింగ్ కల్చర్ (శిబిరంలో విడిది)కి మరింత మక్కువ చూపుతున్నారు. పర్యాటకుల ఆసక్తిని గుర్తించిన రిసార్టు నిర్వాహకులు అడ్వెంచర్ గేమ్స్‌ను జోడిస్తూ ఆటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి వేళ పచ్చికబయళ్ల మధ్య రాత్రి విడిదికి రిసార్టులు ఆహ్వానం పలుకుతున్నాయి. ప్రకృతి ఒడిలో రిసార్టు వెలిసిందా అన్నట్లుగా రిసార్టును తీర్చిదిద్ది పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నారు. వికారాబాద్ అనంతగిరి కొండల పరిసర ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాల ఎ రిసార్ట్ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. వేలాది మంది పర్యాటకులు నిత్యం వికారాబాద్ అనంతగిరి ప్రాంతంలోని రిసార్ట్‌లలో విడిది చేసేందుకు వస్తున్నారు. వారాంతంలో ఎక్కువ మంది పర్యాటకులు కోట్పల్లి ప్రాజెక్టులో బోటింగ్ చేసేందుకు, అనంతగిరి అటవీ ప్రాంతంలో విడిది చేసేందుకు వస్తున్నారు. దీంతో పర్యాటకుల తాకిడి పెరిగి అనుబంధ రంగాలు అభివృద్ధి చెందటంతో పాటు స్థానికులకు ఉపాధి అవ కాశాలు మెరుగవుతున్నాయి. కోటపల్లి ప్రాజెక్టులో చెదురుమదురు సంఘటనలు చోటు చేసుకోవడంతో..ప్రాజెక్టు చుట్టూ కంచె వేసే పనిలో సంబంధిత శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

**-మొదటి స్థానంలో హరివిల్లు రిసార్ట్...**
జిల్లా కేంద్రానికి సమీపంలో.. అనంతగిరి అందాల నడుమ.. కేరెల్లి గ్రామ సమీపంలో 40 ఎకరాల విస్తీర్ణంలో హరివిల్లు రిసార్ట్ నెలకుంది. ఈ రిసార్ట్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు వేలాదిమంది పర్యాటకులకు చక్కటి ఆహ్లాదాన్ని నిర్వాహకులు అందిస్తున్నారు. పర్యాటకుల అభిరుచికి తగ్గట్లుగా రిసార్ట్‌లో చలిమంటలు వేసి, క్యాంపింగ్ లు నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా 50 వేలకు పైగా క్యాపింగ్ శిబిరాలు ఉన్నాయని, వాటిల్లో అనంతగిరిలో వెలిసిన హరివిల్లు రిసార్టే పైచేయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రతినెలా మూడు వేల మంది పర్యాటకులు రిసార్ట్ కు వచ్చి వెళ్తుంటారని నిర్వాహకులు తెలిపారు.

**-ఆహ్లాదం తోపాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నాం**
**: హరివిల్లు రిసార్ట్ యజమాని గంగాధర్ రావు**
అనంతగిరి అటవీ అందాల మధ్య హరివిల్లు రిసార్ట్‌ను గత పది ఏళ్ల క్రితం నుంచి కొనసాగిస్తున్నాం. రిసార్ట్‌కు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచడం తోపాటు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. దాదాపు 100 మంది నిరుద్యోగ యువత హరివిల్లు రిసార్ట్ లోనే ఉపాధి పొందుతున్నారని రిసార్ట్ యజమాని గంగాధర్ రావు తెలిపారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు అహ్లాదాన్ని పంచేందుకు ఆకర్షించే గేమ్స్‌ను ఏర్పాటు చేస్తాం. ఈ పోటీలలో గెలుపొందిన పర్యాటకులకు బహుమతులు ప్రధానం చేస్తాం. పర్యాటకులు వచ్చి వెళ్లేంతవరకు సిసి కెమెరాల నిఘాలో తమ సిబ్బంది వారి వెంటే ఉండి తగిన భద్రత కల్పిస్తాం. సంబంధిత శాఖ అధికారులు సహకరిస్తే హరివిల్లు రిసార్ట్‌ను మరింత అభివృద్ధి పరిచి రాబోయే రోజుల్లో వెయ్యి మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తాం.


అనంతగిరిలోని హరివిల్లు రిసార్టు


ఫైర్ క్యాంపునకు వచ్చిన పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన గుడారాలు


లైవ్ మ్యూజిక్‌లో పర్యాటకుల కేరింతలు

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా నర్సిములు


నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్

**పెద్దేముల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా తెరువటి నర్సిములు ఎన్నికయ్యారు. శనివారం జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.వినయ్‌కుమార్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించగా సంఘ సభ్యులను ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంబాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా తెరువటి నర్సిములు, ప్రధాన కార్యదర్శిగా సంగెం నర్సిములు, కార్యవర్గ సభ్యులుగా బి.నారాయణ,యం.రాములు, జి.చంద్రప్ప, టి.నరేందర్, ఎస్.అనంతయ్య,చాపల వెంకటయ్య, టి.రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తెరువటి నర్సిములు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. సహకార సంఘ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికల అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెరువటి జెట్టెప్ప, తలారి బందెప్ప, ముదిని లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగ్గంగూడలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం : సర్పంచ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో కంటి వెలుగు శిబిరం సోమవారం ఉదయం ప్రారంభం అవుతుందని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగ్గంగూడ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో గ్రామపంచాయతీ హెల్త్ సెంటర్‌లో కంటి వెలుగు శిబిరం నిర్వహించబడుతుందన్నారు. జగ్గంగూడ,సంపన్‌బోల్, జగ్గంగూడ కాలనీ ప్రజలు అందరు కూడ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 6వ తేదీ నుంచి 18వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి సూచించారు.

## భక్తి ఉద్యమం చేసిన గొప్ప ఋషి సంత్ రవిదాస్

**సంత్ రవిదాస్ సేవలు మరువలేనివి : మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



**మొయినాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :**
సమాజాన్ని ఒకదాటిపైకి తెచ్చి అన్ని వర్గాలను కలపడం కోసం భక్తి ఉద్యమం చేసిన మహ ఋషి సంత్‌రవిదాస్ అని బీజేపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి బంటు జ్ఞానేశ్వర్ అన్నారు. మొయినాబాద్ మండల చౌరస్తాలో ఆధ్వర్యంలో సంత్‌రవిదాస్ గారి జయంతి వేడుకలను బంటు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల మాజీ ఎంపీ కోండా విశ్వేశ్వర్‌రెడ్డి హజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... సంత్‌రవిదాస్ ఈ సమాజానికి చేసిన సేవలు, ఆయన చెప్పిన నీతులు, సమాజ నిర్మాణ పునాదలు నేటికి కొత్తగానే కనబడుతున్నాయని అన్నారు, బంటు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఈ సమాజాన్ని ఏకదాటిపైకి రావడానికి, అన్ని కులాలు సమానంగా ఉండాలని భక్తి ఉద్యమం చేశాడని అన్నారు, నేటి సమాజానికి సంత్‌రవిదాస్ యొక్క ఆచరణలు ఎంతో అవసరమన్నారు, ఈయన ప్రజల మధ్య సామాజిక బేదాలను తొలగించి ఆధ్యాత్మిక స్వాతంత్రత వైపు ఐక్యతను ప్రోత్సహించారని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు నడువాలని తెలిపారు. దేవుని వద్ద కులాలు ఉండవని ఆయన తెలిపారు, ఈ కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షులు బోక్క నర్సింహరెడ్డి, రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, సన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు మధుసుదన్‌రెడ్డి, ఎస్సి మోర్చ మండల అధ్యక్షులు వెంకటేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, వెకటేష్ గౌడ్, సినియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మండల కార్యాదర్శి మాధవరెడ్డి, తధితరులు పాల్గోన్నారు,

## వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**చౌడపూర్ ఫిబ్రవరి5,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మరికల్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం మరియు వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పరిగి బిజెపి యువనేత మిట్ట పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేవారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కృష్ణ మోహన్ శర్మ,ఆలయ ధర్మకర్త జయమ్మ, లక్ష్మీనారాయణ చిన్న మల్లికార్జున్ సత్య కుమార్,సర్పంచ్ పాండు రంగయ్య,నరసింహ రెడ్డి,నడిమింటి శివ కుమార్,పాండురంగ చారి,బిజెపి అధ్యక్షుడు బందయ్యా,మైపాల్, శరత్,శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, భక్తులు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

**చౌడపూర్ ఫిబ్రవరి5,ప్రభాతవార్త :**
బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటామని యువనేత బిట్ట పరమేశ్వర్ రెడ్డి అన్నారు.చౌడపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త దశరథ్ తండ్రి ప్రమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకున్న మిట్ట పరమేశ్వర్ రెడ్డి కార్యకర్త ఇంటికి వెళ్లి పరామర్శించి ,ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నర్సింలు,మండల అధ్యక్షుడు బందయ్య,సీనియర్ నాయకులు పెంటయ్య గుప్త,మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,వివిధ మండలాల అధ్యక్షుడు మైపాల్,ఆంజనేయులు,విరపూర్ వెంకటేష్,జనార్ధన్ ,తిరుపతి రెడ్డి,యువ మోర్చా అధ్యక్షుడు శరత్,శ్రీను, రమేష్, నరేష్,రాఘవేంద్ర,రమేష్,పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

-ఆంబోతుతండా యువతకు క్రికెట్,వాలీబాల్ కిట్లు పంపిణీ
-గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం
-ప్రగతి నివేదన యాత్రలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి


యువతకు వాలిబాల్,క్రికెట్ కిట్లను అందజేస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి (బంటి)

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**
గ్రామీణ క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి (బంటి) అన్నారు.ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 14వ రోజు శనివారం రాత్రి మంచాల మండలం ఆంబోత్‌తండా గ్రామంలో జరిగింది.గ్రామంలోని ప్రతి కాలనీలో,ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి..చేయాల్సిన పనులను ప్రజలకు వివరించారు. అదే విదంగా సమస్యలు అడిగి తెలుసుకోని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధిలో భాగంగా గన్‌గల్ గ్రామం నుండి లోయపల్లి వరకు సుమారు రూ.32 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేసినట్లు చెప్పారు.గ్రామంలో బిటీ రోడ్డు,అండర్ డ్రైనేజి,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ తదితర అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.2.11కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.ప్రజల కోరిక మేరకు గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి త్వరలో ప్రహరి నిర్మాణం పూర్తి చేయిస్తానని హామి ఇచ్చారు.సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకుంటే ప్రభుత్వం రూ.3లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.ఖాళి స్థలయం ఉండి ఇళ్ల లేని వారు మీ సేవాలో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.సంత్ సేవాలిల్ విగ్రహాన్ని రంగాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తామని అన్నారు.గ్రామంలోని యువతకు వాలిబాల్,క్రికెట్ కిట్లను అందజేశారు.పాదయాత్రలో మార్కెట్‌కమిటి చైర్మన్ చంద్రయ్య,పార్టీ మండల అధ్యక్షులు చీరాలు రమేష్,ఎంపిపి నర్మద లచ్చిరం,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు హరికృష్ణ, సర్పంచ్ రఘు,బిక్షునాయక్,ఉపసర్పంచ్ బద్రినాథ్ గుప్త,ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్,తీళ్లపల్లిగూడ ఎంపిటిసి సుకన్య,ప్రధాన కార్యదర్శి బహుదూర్,నాయకులు సికిందర్,రవి, కష్నునాయక్, బాలు,టిల్లు,అంజమ్మ,బంటి యూత్ ఫోర్స్ సభ్యులు తిదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి రావడం ఖాయం

- మహబూబ్‌నగర్ పార్లమెంటరీ ప్రభారి
- శ్రీవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన ఇతర పార్టీల నాయకులు భారీగా బిజెపిలో చేరిక

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :**
రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మహబూబ్‌నగర్ పార్లమెంటరీ ప్రభారి అన్నారు. ఆదివారం షాద్‌నగర్ బీజేపీ పార్టీ కార్యాయలంలో నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొత్తూరు మండల అధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. వీరికి మహబూబ్‌నగర్ పార్లమెంటరీ ప్రబారి, శ్రీవర్ధన్‌రెడ్డి, ఆశోక్‌గౌడ్, అందేబాబయ్య, మిధున్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రబారి మాట్లాడుతూ... దేశంలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ విజయ పథంలో దూసుకుపోతుందని, పార్టీ సిద్ధాంతలు నచ్చిన చాలా మంది నాయకులు నేడు పార్టీలో చేరుతున్నారని, ఇదీ ఎంతో శుభసూచికమని, రాష్ట్రంలో బీజేపీ పార్టీ క్రమంగా బలం పెంచుకుంటుందని అన్నారు. పార్టీలో చేరుతున్న నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని, రాబోయే రోజుల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని ఆయన అన్నారు. అనంతరం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో, షాద్‌నగర్‌లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఇతర పార్టీల్లో చాలా మంది నాయకులు ఇబ్బందులు పడుతున్నారని, బీజేపీ పార్టీలో అలా ఉండదని, కష్టపడ్డ ప్రతి కార్యకర్త ఎదగడానికి బీజేపీ పార్టీ అన్ని విధాలుగా సహాకరం అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలతో ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నారో ఆ మోసాలను ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 10 నుంచి 25 వరకు జజరిగే కార్నర్ మీటింగ్‌లలో విజయవంతం చేయాలని, టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి భారతీయ జనతా పార్టీ విజయానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మాగౌడ్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, సుధాకరప్ప, దేవేందర్‌రెడ్డి, మాణిక్యం, జె.నర్సింహా తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


పార్టీలో చేరుతున్న నాయకులతో బీజేపీ నాయకులు

## జంగారెడ్డిపల్లిలో అగ్రాఫీడ్ ఫ్యాక్టరీ రావటం శుభపరిణామం
### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా అగ్రాఫీడ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఫిబ్రవరి5,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా అగ్రాఫీడ్ ఫ్యాక్టరీ ప్రారంభించటం మండలానికి శుభపరిణామమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో కాళ్ళ దానను తయారు చేసే ఫ్యాక్టరీని ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీతో రైతులకు మేలు చేకూరుతుందని ఆయన అభినందించారు.ఫ్యాక్టరీ యాజమాన్యం ఇక్కడ ప్రాంతంలో నెలకొల్పటం మనందరికి గర్వకారణం అన్నారు.రాబోయే రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గానికి మరిన్న ఫ్యాక్టరీలు ,పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు.రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి కాళ్ళ ధానను తీసుకోచ్చేందుకు అధిక ధరలు అయ్యే అవకాశం ఉండేదని ప్రస్తుతం విష్ణుప్రాస అగ్రాఫీడ్ ఫ్యాక్టరీతో తక్కువ ధరలో లభించే అవకాశం ఉందని అన్నారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,స్థానిక సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి,ఫ్యాక్టరీ యాజమానులు కెఎస్ఎన్ రాజు,రంగారాజు,సర్పంచ్‌లు శ్యాంసుంద ర్ రెడ్డి,ధరణీ శివ శంకర్‌రెడ్డి,ఈశ్వర్ నాయక్,లలతి జానయ్య,దాసరి కిష్టమ్మ, చంద్రయ్య,గ్రామస్థులు మోహన్ రెడ్డి,జైపాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,కుమార్,బిమ్లా నాయక్,యాదయ్య, జంగయ్యతో పాటు ఆయా గ్రామాల రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా రత్న అవార్డుకు ఎంపికైన ఎర్రన్‌పల్లి శ్రీనివాస్

**కొడంగల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త**
కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి (ఎర్రన్‌పల్లి) గ్రామానికి చెందిన తెలంగాణా ఉద్యమకారుడు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్‌ను జాతీయ విద్యాచ రత్న నేషనల్ ఆవార్డుకు ఎంపికైనట్లు జాతీయ ఆవార్డు కమిటీ వారు ప్రకటించారు.బహుజన సాహిత్య అకాడమీ(బీఎస్ఏ) జాతీయ కమిటీ అద్వర్యంలో 2023 సంవత్సరానికి గాను జాతీయ విద్యా రత్న నేషనల్ ఆవార్డుకు శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు.ఆవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చెర్మేన్ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఆవార్డు ఆహ్వాన పత్రాన్ని హైద్రాబాద్‌లోని బహుజన సాహిత్య ఆకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏడాది ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు,రచయితలు,కవులు,స్వచ్ఛంధ సంస్థలకు ఈ ఆవార్డు అందజేయనున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈ సంవత్సరం మార్చి 12న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 6వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా విద్యా తర్న నేషనల్ ఆవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.సౌత్ ఇండియాలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణా తమిళనాడు,కర్నాటక,కేరళ,పుదుచ్చేరి తదితర రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది డెలిగేట్స్ కాన్ఫరెన్స్‌కు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ ఆవార్డు లేఖను అందజేసిన వారిలో బీఎస్ఏ తెలంగాణా అద్యక్షులు గౌతం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆవార్డు లేఖను అందుకుంటున్న ఎర్రన్‌పల్లి శ్రీనివాస్

## తుర్కపల్లిలో శ్రీపెద్దమ్మతల్లి దర్శించుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్


తుర్కపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగ జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొని దర్శించుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్న ఆలయ చైర్మన్ డి.ముత్యాలు, నాయకులు కె.నర్సింగ్‌రావు, పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు, భక్తులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
తుర్కపల్లి గ్రామంలో ఆదివారం శ్రీపెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగ పెద్దమ్మ పండుగను గ్రామ ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. మూడు రోజుల నుంచి జాతర (పండుగ) ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం ఉదయం మాజీ మంత్రి,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తుర్కపల్లి గ్రామాన్ని సందర్శించి శ్రీపెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను ఆలయ చైర్మన్ డి.ముత్యాలు సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మూడుచింతలపల్లి మండల బిజెపి అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్‌రావు, ఆలయ చైర్మన్.డి.ముత్యాలు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పూడూరులో ఘనంగా కోటమ్మ ఉత్సవాలు


పోతురాజుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో ఆదివారం కోటమ్మ దేవాలయంలో నిర్వహించిన ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.రెండు రోజులపాటు జరిగిన ఉత్సవాల సందర్భంగా ఆదివారంరోజు కోటమ్మ మాతాకి గ్రామంలోని భక్తులు పలు రకాల పిండివంటలు తయారుచేసి నైవేద్యం సమర్పించేందుకు ఒగ్గు కళాకారులు (బీర్లవారు)డోలు, వాయిద్యాలు,డప్పు చప్పుళ్ల మధ్య వీధివీధిలో కలియ తిరుగుతూ దేవాలయం వరకు భారులు తీరారు.మధ్యాహ్నం అమ్మవారిఆలయం ఆవరణంలో జోగిని చేత భవిష్యవాణి కార్యక్రమం జరిగింది.అనంతరం పోతురాజుల విన్యాసాలు,శివ సత్తుల పూనకాలు భక్తులను ఆలరింపజేశాయి.ఈ సందర్భంగా గ్రామస్తులతోపాటు మండలంలోని వివిధ పార్టీల నాయకులు,చుట్టు ప్రక్కల గ్రామాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.దీంతో గ్రామం అంతా శ్రీ కోటమ్మవారి నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న జడ్పీటీసీ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి పోమాలపల్లి గుట్ట పైన వెలసిన వెంకటేశ్వర స్వామి వారి ఆలయం జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఆదివారం కేశంపేట మండల జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రావణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జడ్పీటీసీ దంపతులను శాలువ పూలమాలలో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాములు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జడ్పీటీసీ దంపతులు పాల్గొని అన్నదానం చేశారు. 5 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు నియోజకవర్గంలోని అన్ని మండలాలో నుంచి భారీగా భక్తులు తరలి వస్తారని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ పంతులు, మాజీ జడ్పీటీసీ నర్సింగ్‌రావు, బోర్డు మెంబర్లు, మాజీ సర్పంచి జగన్‌రెడ్డి, అంజయ్య, పూజారి వెంకటేశ్వర శర్మ, పోమాల్‌పల్లి గ్రామ సర్పంచి నిద్ర కృష్ణయ్య, డిప్యూటీ సర్పంచి రమేష్, వెంకటేష్‌గుప్త, నిర్ధవెల్లి గ్రామ సర్పంచి వెంకటయ్య,డిప్యూటీ సర్పంచు మల్లేష్, భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ దంపతులు తదితరులు